www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 04, ఆగస్ట్ 2024 పేజీలు: 04



# సమాజహితం కోరేవారు ఎప్పుడూ ఆనందంగా ఉంటారు

## ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-ఆగస్టు 03:

మహాత్మా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో పాలకుర్తి కేజీబీవీ లో డ్యూయల్ డెస్కులను అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే మామిడాల.యశశ్విని రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్.మల్లన్న పాల్గొని, ప్రారంభించారు. అనంతరం మండలములోని ప్రభు త్వ స్కూల్లో ఎస్ఎస్సి విద్యార్థులకు, అలాగే జిల్లాలోనే అన్ని కేజీబీవీల మొదటి ర్యాంక్ వచ్చిన వారికి మొత్తం 34మందికి మెరిట్ అవా ర్డ్స్ అందజేశారు. ఈ సందర్భం గా అతిధులు మామిడాల యశస్వి ని రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు మాట్లాడుతూ.. మిగతా 2లో..



# స్తంభించిన ట్రాఫిక్

- దోమల పెంట నుండి సున్నిపెంట వరకు భారీ ట్రాఫిక్
- శ్రీశైలం డ్యాం 10 గేట్లు ఎత్తివేత..
- 20అడుగుల మేర ఎత్తు ఎగిసిపడుతున్న వరద నీరు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్ ఆగస్టు 4:

శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి వెంట అక్కడక్కడ భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. దోమల పెంట నుండి సున్ని పెంట వరకు దాదాపు పది కిలోమీటర్ల వరకు శ్రీశైలం ఘాటు వరకు ట్రాఫిక్ నేర్చుకోవడంతో పోలీసుల సహకారంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటు మిగతా 2లో..





# పోలీసులు చట్టానికి చుట్టాలు కారు

- సమ న్యాయం దిశగా పోలీస్ బాస్
- తప్పటడుగులు వేస్తే పోలీసు సిబ్బందిపై వేటుకు వెనకాడని వైనం
- ఇటీవల చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఇద్దరిపై కఠిన చర్యలు
- శభాష్ పోలీస్ బాస్ అంటూ పలువురి ప్రశంసలు

2లో..







# స్తంభించిన ట్రాఫిక్

(మొదటి పేజీ తరువాయి..)



న్నారు. శ్రీశైలం డ్యాం పది గేట్లు ఎత్తివేసి దిగువ ప్రాంతమైన నాగార్జునసాగర్ కు వరద నీరును పంపించడం జరుగుతుందని డ్యామ్ అధికారులు తెలిపారు. డ్యాం గేట్లు ఎత్తడంతో 20 ఫీట్ల ఎత్తులో నీరు ఎగిసిపడడం పట్ల పర్యాటకులు భక్తులు డ్యాం పరిసర ప్రాంతాలలో కుటుంబ సభ్యులతో సహా వచ్చి సంతోషంగా గడుపుతున్నామని తెలిపారు. మరికొందరు డ్యామ్ అందాలను సెల్ఫీలు చిత్రీకరించుకు%శీ%టున్నరు. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం దగ్గర భక్తులతో పర్యాటకుల రద్దీ అధికమై పోయింది. మన్ననూర్ చెక్ పోస్ట్ దగ్గర కిలోమీటర్ ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది. అటవీ శాఖ అధికారులు అడవి ప్రాంతంలో ఎవరు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను వేయకుండా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ముందస్తు సూచనలు తెలియజేస్తున్నారు. వరద నీరు ఎగువ ప్రాంతం నుండి ఎక్కువ అయితే 30, 40 అడుగుల ఎత్తులో నీటిని వదలడానికి సిద్ధంగా ఉన్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. శనివారం కావడంతో భాగ్యనగరం నుండి పర్యాటకులు వేలాదిగా తరలి వస్తున్నారు. రేపు మరింత ట్రాఫిక్ జామ్ అయ్యే యోచనలో ఉన్నందున పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టారు.



# సమాజహితం కోరేవారు ఎప్పుడు ఆనందంగా వుంటారు









(మొదటి పేజీ తరువాయి..)

మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ను స్థాపించి, ఎందరికో సహాయ సహకారాలు అందిస్తున్న వ్యవస్థాపకులు గంట.రవీందర్ మరియు సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నెహ్రూ గారు అన్నట్టు మధ్యతరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వ హాస్టల్ వసతి కల్పించి, వారికి విద్యాబుద్ధులు నేర్పించి, వారి ఎదుగుదలకి గురుకుల పాఠశాలలు ఎంతగానో దోహదం చేస్తున్నాయన్నారు.. స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఆర్ఐ లు, గ్రామస్తులు చేయుతను అందించి ఇంకా (అభివృద్ధి) మెరుగుపడేలా సహకరించాలన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామీణ విద్య వ్యవస్థను (పటిష్టం) మెరుగుపరచడమే తమ లక్ష్యం అన్నారు.. అందుకు మొన్న ప్రకటించిన బడ్జెట్లో విద్య, వైద్యం, వ్యవసాయం మీదే ఎక్కువ బడ్జెట్ కేటాయించమన్నారు. తాము గత ముప్పై సంవత్సరాలుగా స్వచ్ఛంద ప్రజా సేవలో ఉన్నామని, ప్రజా సేవకే రాజకీయాలలోకి వచ్చామన్నారు.. తాము నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికే పాటు పడుతున్నామని యశస్విని రెడ్డి అన్నారు.. పది మందికి చేసే సహాయంలో మనస్ఫూర్తితో పాటు ఆనందం, గౌరవం ఉంటుందన్నారు. మాజీ రాష్ట్రపతి, భారత రత్న ఏపీజే .అబ్దుల్ కలాం అంతటి వారే తాను నేర్చుకున్నది ఇసుక రేణువు అంత అని చెప్పుకోచ్చారని, విద్యార్థులు ఎప్పుడు చదువు పైనే శ్రద్ధ ఉంచి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.. సమయాన్ని వృధా చేసుకోవద్దని, ఇప్పుడు కష్టపడి మంచి ఫలితాలు సాధిస్తే, మంచి ఉద్యోగం సాధించి, జీవితంలో స్థిరపడి జీవించవచ్చన్నారు.. వ్యసనాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమం లో డిఇఓ రాము, ఎంపీడీఓ రాములు,ఎంఎల్ఓ పోతుగంటి.నర్సయ్య మరియు అధికారులు, ఉపాధ్యాయ బృందం, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు చట్టానికి చుట్టాలు కారు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ ( జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

పోలీసులు చట్టానికి చుట్టాలు కాలేరనే వాస్తవాన్ని వనపర్తి జిల్లా పోలీసు బాస్ నిరూపిస్తున్నారు. విధుల్లో ఉండే కానిస్టేబుల్ ల నుండి మొదలుకొని ఎస్ఐల వరకు కొందరు సామాన్య ప్రజలతో విధుల్లో ఉన్నా లేకపోయినా పోలీసు శాఖ అనే అహంభావంతో దురుసుగా ప్రవర్తిస్తుంటారు. కొందరు అదే రీతిలో వ్యవహరిస్తుండడంతో పోలీసు శాఖకు మాయని మచ్చగా మారుతోంది. దీంతో సామాన్య ప్రజలు వారిపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు జంకుతుంటారు. ఒకవేళ ఫిర్యాదు చేసినా ఉన్నతాధికారులు ఫిర్యాదుదారుల పైనే ఎదురు ప్రశ్నించి ఉన్నది లేనిది ఆపాదిస్తారని అనుకుంటుంటారు. ఇలాంటి సంఘటనలు అప్పుడప్పుడు సమాజంలో ప్రతి ఒక్కరం వింటుంటాం. కానీ అందుకు విరుద్ధంగా పోలీసు శాఖలో ఎవరు తప్పు చేసినట్లు ఫిర్యాదు అందినా విచారించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఫలితంగా తప్పు చేసిన పోలీసు అధికారుల పైన ఫిర్యాదు చేస్తే సమన్యాయం జరుగుతుందనే భావన వనపర్తి జిల్లాలో వ్యక్తమౌతోంది. ఇందుకు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్ తప్పు చేసిన పోలీసు శాఖ సిబ్బంది, అధికారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ క్రమంలో పోలీసు శాఖలో దురుసుగా వ్యవహరించే అన్ని విభాగాల్లోనూ కానిస్టేబుల్ మొదలుకొని ఎస్సైల వరకు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సీఐలు సైతం హుందాగా వ్యవహరించాలని, దుర్భా వ్యవహరించొద్దని ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయా పోలీస్ స్టేషన్లకు సంకేతాలు జారీ చేస్తున్నారు. ఇటీవల పానగల్ ఎస్సై విధి నిర్వహణ అనంతరమో లేక విధుల అవసర నిమిత్తమో తెలియదు కానీ సివిల్ డ్రెస్ లో పొరుగున ఉన్న నాగర్కర్నూల్ జిల్లాకు కారులో వెళ్లారు. ఈ క్రమంలో రోడ్డు దాటే సమయంలో ఓ ద్విచక్ర వాహనదారుడుతో ఘర్షణ పడి అతనిపై పిడి గుద్దులు గుద్ది తీవ్రంగా గాయపరచడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు సీసీ పుటేజీల ఆధారంగా సదరు ఎస్సై కళ్యాణ రావుపై చర్యలకు ఉపక్రమించి ప్రాథమిక విచారణ అనంతరం ఆయనను జిల్లా పోలీసు కార్యాలయానికి అటాచ్మెంట్ చేశారు. అలాగే ఖిల్లా గణపురం పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించే కిషోర్ కుమార్ రెడ్డి అనే కానిస్టేబుల్ రెండు రోజుల సెలవుపై వెళ్లి నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలోని వంకేశ్వరం వంకేశ్వరం గ్రామ శివారులో పోలీసులు చేపట్టిన వాహన తనిఖీకి సహకరించకుండా సదరు పోలీసు సిబ్బందిపై దాడికి దిగిన ఘటనలో ఆయనపై కేసు నమోదు చేసి అక్కడి పోలీసులు రిమాండ్ కు తరలించారు. ఈ ఉదంతాన్ని జిల్లా పోలీసు బాస్ చాలా సీరియస్ గా తీసుకొని ప్రాథమిక విచారణ అనంతరం ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలా వారం రోజుల వ్యవధిలోనే పోలీసు శాఖలోని ఇద్దరు సిబ్బందిపై కఠిన చర్యలకు ఉపక్రమించడంతో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు సిబ్బందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లు అయింది. జిల్లా పోలీస్ బాస్ చర్యలతో ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం కుదిరినట్లు అయింది.



# దండు మారమ్మ బోనాల ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొనాలి

**నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు**

**దర్గా రవికుమార్ దళితరత్న అవార్డు గ్రహీత**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 03:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 3వ వార్డు అన్న నగర్ లో, నేడు ఆదివారం జరిగే దండు మారెమ్మ బోనాల వేడుకలలో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని, దళిత రత్న అవార్డు గ్రహీత, ఆల్ ఇండియా ఎస్.సి.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ఆర్గనైజేషన్



సెక్రెటరీ దర్గా రవికుమార్ తెలిపారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ... సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దండు మారెమ్మ ఎంతో పవిత్రమైన దేవత అని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, వారు అమ్మవారిని కోరారు. దండు మారెమ్మ ఆలయ నిర్వాహకులు ఇప్పిడి గోపాల్ ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల వేడుకలకు, ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అధికారులు రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేయాలని దర్గా రవికుమార్ ప్రజలను కోరారు.



## గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయం

**మోడీ మందకృష్ణ చిత్రపటాలకు పలాభిషేకం**

ఫోకస్ న్యూస్ బాల్నగర్ కంటోన్మెంట్ ఆగస్ట్ 03

ఇటీవల ఎస్సీ వర్గీరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు మాదిగల ఉన్నతికి ఎంతో దోహద పడుతుందని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, బిజెపి ఎస్సీ మోర్చా మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లో జగదీష్ మాదిగ అన్నారు. మందకృష్ణ మాదిగ పోరాట వారిని సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందని బాలనగర్ నర్సాపూర్ చౌరస్తాలోని మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రధానమంత్రి మోడీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ గత 30సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ తన భుజ స్కందాల పై మోస్తూ, ఇంత ఘన విజయాన్ని సాధించిన, మంద కృష్ణమాదిగ కు మరియు ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ వర్గీకరణకు ఒక కమిటీ వేసి మాకు ఈ తియ్యాటి ఫలాలను అందించిన, మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ లకు ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి కో కన్వీనర్ పద్మయ్య, కూకట్ పల్లి కన్వీనర్ శ్రీకర్ రావు, మూసపేట్ కార్పొరేటర్ మహేందర్, బాలానగర్ అధ్యక్షుడు రమేష్, కూకట్ పల్లి అధ్యక్షుడు నాగరాజు, మూస పెట్ అధ్యక్షుడు మనోహర్, కంచే మహేందర్, హరి మరియు ఇతర మహిళా కార్యకర్తలు బీజేపీ నేతలు, మాదిగ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు...

## కలకోట ఎంపీటీసీ మార్త కనకయ్య ను ఘనంగా సన్మానించిన మండల నాయకులు

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 03:




బోనకల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీలు సన్మాన కార్యక్రమంలో కలకోట ఎంపీటీసీ మార్త కనకయ్య ను ఎంపీటీసీగా వారు చేసిన సేవలను కొనియాడి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ సభ్యులు పైటపల్లి కిషోర్ కుమార్, ఎక్స్ జెడ్పిటిసి టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ కొండా బోనకల్ జడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు ఎక్స్ ఎంపీపీ చిట్టి మూలు నాగేశ్వరావు సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ కలకోట కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రామకోటి కలకోట ఎక్స్ ఎంపీటీసీ టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ఇటిక్యాల శ్రీనివాస్ రావు సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు ఘనంగా సన్మానించడం జరిగింది. బోనకల్ మండల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక మైన తీర్పు



**-ఈ తీర్పు సామాజిక న్యాయాన్ని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టింది**

**-30 ఏళ్ల ఉద్యమాన్ని నిలబెట్టుకుంటూ వచ్చిన మందకృష్ణ మాది సంకల్పా బలాన్ని మరువలేము**

**-అధర్మంపై 30 సంవత్సరాల నాయబద్ధమైనటువంటి పోరాటం గెలిచింది**

**-కూరపాటి సునీల్ మాదిగ**

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర ఆగస్టు 03:

మధిర మండల పరిధిలో ఎమ్మార్పీఎస్ సమావేశంలో పత్రిక ప్రకటనలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మకమైనది అని ఈ తీర్పు సామాజిక న్యాయానికి రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనమని 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రయాణం అంతిమ విజయం మందకృష్ణ మాదిగ గారి సంకల్ప బలానికి నిదర్శనమని 30 సంవత్సరాల పోరాటంలో త్యాగాలు అవమానాలు నిందలు భరిస్తూ అంతిమ విజయం చేకూర్చిన మందకృష్ణ మాదిగ గారు మాదిగల దైవం అని అధర్మంపై 30 సంవత్సరాల న్యాయమైన ఉద్యమం గెలిచిందని ఈ ఉద్యమం లో అమరుల త్యాగం మరువని యావత్తు మాదిగ జాతి గర్వంగా తలెత్తుకుని నడిచే స్థాయి కృష్ణ మాదిగ గారి ద్వారా వచ్చిందని ఈ 30 సంవత్సరాల ఉద్యమంలో మధిర నియోజకవర్గ కేంద్రంగా ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన అందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెర్పీఎస్ జిల్లా నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయవరపు దేవదాసు మాదిగ, ఆశీర్వాదం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండూరి రాజేష్ మాదిగ, ఎఎంఎస్ఎఫ్, స్టూడెంట్ యూనియన్ మధిర మండల అధ్యక్షుడు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ,కంటపూడి వెంకటేశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాచారం వెస్లీ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

వెస్లీ స్కూల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. విద్యార్థి విద్యార్థులతో కలిసి సరదాగా కాసేపు ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆయన సూచించారు. విద్యార్థుల



సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, బేకులపల్లి రామచందర్, భూపాల్ రెడ్డి, బేకి రాజశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రెబల్ రాజు, మంగోలి శివ, రాజబాబు పాల్గొన్నారు



## సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలి

పెద్దవంగర: ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 03



సేవా కార్యక్రమాలకు చేయూత అందించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ మాధవపెద్ది వాణి అన్నారు. లయన్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ ఏసి జాన్ బన్నీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా తరుణి అధ్యక్షురాలు వాణి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవతాపురం అంగన్వాడి సెంటర్ లో గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ....ప్రజల అవసరం మేరకు సేవలు అందించేలా లయన్స్ సేవా తరుణి సంస్థ పనిచేస్తోందని, మన సమాజంలో ఆపదలో ఉన్న పొరుగువారికి సహకారం అందించాలనే సదాశయంతో సేవా తరుణి సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఆదుకునేందుకు సంస్థలు ముందుకు వచ్చి, పేద విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ రేవూరి శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి ఆమంచి రాధిక, పాఠశాల హెచ్ఎం తిరుపతిరెడ్డి,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వేణుమాధవ్, క్లబ్ మెంబర్ రాజ సుకన్య, రజిత, ఉమా, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహారించుకోవాలి : రవి నాయక్

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఆగస్టు 3**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టీపీటీఫ్ )నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీనగర్ క్రీడా మైదానంలో పదోన్నతలు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో మాట్లాడుతూ..ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వారని పేర్కొనడం శోచనీయమన్నారు. రాష్ట్ర టీపిటిఎఫ్ కమిటీ మేరకు శనివారం అచ్చంపేట పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కనీస వేతనాలు అందుకోకుండా విద్యార్థులకు న్యాయమైన విద్యను



అందిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులను కించపరచడం తగదన్నారు. రాష్ట్ర సాధన తో పాటు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో ప్రైవేటు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

## ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట 03:**



తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం నాడు బోనాల సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కొత్త దేవాలయాలకు ప్రభుత్వం నుండి నూతనంగా మంజూరైన చెక్కులను, పికెట్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో దేవాలయ నిర్వాహకులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తేజ్ పాల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంతోష్ యాదవ్, రేపల్లె వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ ఆలయాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రా విజేతలను ప్రకటించి మహిళా ప్రయాణికులకు బహుమతులను అందజేసిన తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 03**

తొర్రూరు టి జి ఎస్ ఆర్ టి సి బస్ డిపో నుండి హైదరాబాదు ఖమ్మం వరంగల్ పట్టణాలకు నడుస్తున్న సూపర్ డీలక్స్ బస్సులు లో ప్రయాణించే మహిళలకు ప్రత్యేక ఆకర్షణగా 15 రోజులకు ఒకసారి బస్టాండ్ ప్రాంగణంలో శనివారం అందరి సమక్షంలో లక్కీ డ్రా ను తీసి . ఈ డ్రాలో గెలుపొందిన ముగ్గురు మహిళ విజేతలకు తొర్రూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ పద్మావతి. బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సర్వీస్ ఏర్పాటు చేసిన దగ్గర నుండి అనేక అవస్థలు పడుతూ ప్రయాణం చేయ లేనివారు డీలక్స్ బస్సులలో ప్రయాణం చేస్తున్నారు డీలక్స్ బస్సులో ప్రయాణం చేసే మహిళలు ఎవరైనా సరే తమ టికెట్ వెనకాల మీ పేరు సెల్ నెంబర్ రాసి డ్రైవర్



సీటువెనకాల ఉన్న బాక్స్ లో దిగేముందు వేసి వెళితే 15 రోజులకు ఒకసారి డ్రా తీసి బహుమతులు అందిస్తున్నామన్నారు . ప్రయాణికులను ప్రోత్సహించేందుకే ఆర్టీసీకి ఆదాయాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలూరు ప్రయాణికుల సమక్షంలో డ్రైవరు కండక్టర్ సమక్షంలో అధికారులు రజిత పాల్గొన్నారు.

# 30 ఏళ్ల ఉద్యమానికి సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పుకు అభినందనలు - ఇరుకు జానేష్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఆగస్టు 03:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల నాయకుడు ఇరుగు జానేసు మర్రి ప్రేమ్ కుమార్ మంద నాగరాజ్ మందకృష్ణ మాదిగ పోరాటం చిరకాల కోరిక ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల పోరాటానికి భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలు లిఖించదగ్గ విషయం ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ మూర్తుల వీరులకు ఆత్మ సంతృప్తి ఇచ్చి ఉద్యమానికి అన్ని రకాలగా సహాయ సహకారాలు అందించిన అన్ని వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు ఉదయ పూర్వక ఉద్యమ అభినందనలు సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది.సామాజిక న్యాయం వైపు



నిలబడింది. ఈ తీర్పు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనం అని అన్నారు.



# పెద్దవంగర మండల బీజేవైఎం మండల అధ్యక్షుని మెరుగు సందీప్ కుమార్

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 03**

మండల కేంద్రం లో మానుకోట జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ గారి ఆదేశాల మేరకు పెద్దవంగర మండల బీజేవైఎం మండల అధ్యక్షుని గా మెరుగు సందీప్ కుమార్ ని నియమించడం జరిగింది..దీనిలో మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము, జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ రవి, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, రాము కటోజు భాస్కరాచారి, ముఖేష్, శంకర్, శ్రీకాంత్, కిరణ్, కుమార్, రాజు, హరీష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ కర్ అన్నపూర్ణ జ్ఞాపకార్థం అన్నదానం

## పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీపిణీ





**ఫోకస్ న్యూస్ ( సదాసిపేట్ ) ఆగస్టు : 3**

సదాశివపేట హొవికారాబాద్ కీర్తిశేషులు ఇందూర్ కర్ అన్నపూర్ణ జ్ఞాపకార్థంహొ మాతృమూర్తి ఇందూర్ రుక్మిణమ్మ సౌజన్యంతోహొ శనివారం నాడు హనుమాన్ మందిరంలో రవీందర్ శర్మ పరివేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా పేదవృద్ధులకు 30 మందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రుక్మిణమ్మ కుటుంబ సభ్యులుహొ విజయ. అరుణ. శాలిని. పార్వతమ్మ. రాజు. రమేష్. తదితరులుపాల్గొన్నారు.